ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు, ఉపాధ్యాయులు

అంగన్వాడీల గోడు పట్టదా?

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ అన్నమయ్య జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. కేంద్రాలకు తాళాలు పగులగొట్టించడం, సచివాలయ సిబ్బందికి బాధ్యతలు అప్పగించడం వంటి చర్యలకు ప్రభుత్వం పూనుకుంటోంది. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.

డిమాండ్లు సాధించేదాకా సమ్మెబాట
నాలుగో రోజు కొనసాగిన నిరసనలు

రైల్వేకోడూరు : కేంద్రం తాళాలు పగులగొడుతున్న ఐసిడిఎస్ సిబ్బంది

ప్రజాశక్తి-పీలేరు

ప్రభుత్వానికి అంగన్వాడీల గోడు పట్టడం లేదని, వారి న్యాయమైన సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె ఆగదని, ప్రభుత్వం వారిని భయపెట్టి సాధించేది ఏమీ లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా జనరల్ సెక్రెటరీ రాజేశ్వరి తెలిపారు. సిఐటియు, ఎఐటియుసి సంయుక్త ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు చేపట్టిన సమ్మె శుక్రవారానికి నాలుగవ రోజు చేరుకుంది. పీలేరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు వారు చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి జనసేన పార్టీ పీలేరు నియోజకవర్గ బాధ్యులు బెజవాడ దినేష్, ఇతర నాయకులు పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు దనాసి వెంకట్రామయ్య, సిఐటియు నాయకులు పరంజ్యోతి, కృష్ణమ్మ, రెడ్డెప్ప, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి సాంబశివ, సిపిఐ జిల్లా నాయకులు టిఎల్ వెంకటేష్, నరసింహులు, అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** హక్కుల సాధన కోసం అంగన్వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గం బాధ్యులు పూల భాస్కర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి సికిందర్, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి శ్రీహరి, ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రా రెడ్డి, సుబ్బారెడ్డి, రాజు తదితరులు నిరసనలో పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మి, కార్యకర్తలు ఈశ్వరమ్మ, అమరావతి, శివరంజని, శివ జ్యోత్స్న, విజయమ్మ పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** అంగన్వాడీల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని నిమ్మనపల్లి మండలం అంగనవాడీ కార్యకర్తలు, సహాయకులు డిమాండ్ చేశారు. ఎంపిడిఒ కార్యాలయం ఎదుట నల్ల దుస్తులను ధరించి తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని ధర్నా చేశారు. అనంతరం స్థానిక ఎంపిడిఒ శేషగిరిరావుకు వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యాకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుండి మండల ప్రజా పరిషత్తు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి మండల ఎఒ థామస్‌కు వినతి పత్రం అందజేసి అక్కడి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ రఫీ అహ్మద్‌కు వినతి పత్రం అందజేసి తమ నిరసన తెలిపారు. కార్యక్రమంలో ములకలచెరువు ,బి.కొత్తకోట, పిటిఎం మండలాల కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. సిపిఐ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, సలీం, రఘునాథ్ మద్దతు తెలిపారు. **ఓబులవారిపల్లి :** రైల్వేకోడూరు ప్రాజెక్టు దగ్గర అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెకు మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.జయరామయ్య, కెవిపిఎస్ మండల కార్యదర్శి పెంచలయ్య, డివైఎఫ్ఐ నాయకులు జాను ప్రసాద్, సిఐటియు మండలం కార్యదర్శి కె.వి.రమణ, మహిళా సంఘం నాయకులు మెహెతాజ్, సునీత, మంజుల మద్దతు తెలిపారు. **మదనపల్లి :** స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్వాడీలు నిరసన తెలిపారు. అంగన్వాడీ సెంటర్‌ల తాళాలను పగుల గొట్టడాన్ని నిరసిస్తూ ఐసిడిఎస్ కార్యాలయం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం, చిత్తూరు బస్టాండ్‌లోని వాల్మీకి సర్కిల్ నుంచి ర్యాలీగా వెళ్లి ఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు సంఘీభావాన్ని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు మధురవాణి, గంగాగీత, కార్యకర్తలు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి:** అంగన్వాడీలు కరుణశ్రీ, గౌరీ, స్వరూప రాణి, సులోచనలు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయం నుండి తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల వరకు ర్యాలీగా వెళ్లారు. తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ సురేంద్రనాథ్‌కు వినతిపత్రం సమర్పించారు.

బలవంతంగా అంగన్వాడీ కేంద్రాన్ని తెరిచిన సిడిపిఒ

రాజంపేట అర్బన్ : సిడిపిఒ సుజామణి పట్టణంలోని కొలిమి వీధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని బలవంతంగా తెరిపించారు. ప్రభుత్వ బెదిరింపులు, తాటాకు చప్పులకు భయపడేది లేదని, అధికారులు బెదిరింపు ధోరణి మానుకోవాలని అంగన్వాడీలు హెచ్చరించారు. **తంబళ్లపల్లి:** తంబళ్లపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను ఎంపిడిఒ సురేంద్రనాథ్, సిడిపిఒ నాగవేణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ల, గ్రామ సచివాలయ ఉద్యోగులచేంద్రాలను పునఃప్రారంభించారు. **రామాపురం:** మండలంలో 13 గ్రామపంచాయతీ పరిధిలోని 65 అంగన్వాడి కేంద్రాలు ఉండగా 28 కేంద్రాలను గ్రామాల సచివాలయ ఉద్యోగులు. అంగన్వాడీ సూపర్వైజర్లు పద్మజ, సుజాతమ్మ, హుస్సేనమ్మ తాళాలు పగలగొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అంగన్వాడి సూపర్వైజర్లు డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు. **పెద్దమండ్యం:** అంగన్వాడీల సమ్మె కొనసాగించారు. బస్టాండ్ సర్కిల్‌లోని అంగన్వాడీ కేంద్రాన్ని సచివాలయం మహిళా పోలీసు సుప్రజ సమక్షంలో సిబ్బంది తాళాలు తీశారు. కేంద్రంలోనికి వెళ్లి అక్కడ ఉన్న స్టాకును స్వాధీనం చేసుకున్నారు.

అంగన్వాడీ కేంద్రాలకు రక్షణ కల్పించాలి

అంగన్వాడీ కేంద్రాలకు అధికారుల నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి సికిందర్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు పట్టణ పోలీస్ స్టేషన్‌లో సిఐ ముత్తయ్య ఆచారికి ఫిర్యాదు చేశారు. మెప్మా, సచివాలయ సిబ్బంది మూసివున్న అంగన్వాడీ కేంద్రాలను తాళాలు బద్దలు కొట్టి తెరుస్తున్నారని తెలిపారు. కేంద్రాలలో ఉన్న రికార్డులు, గర్భిణి, బాలింతలు, చిన్నారులకు అందించే పోషకాహారాల భద్రతకు ముప్పు ఉందన్నారు. తమ ఫిర్యాదును స్వీకరించి అంగన్వాడీ కేంద్రాలకు భద్రత కల్పించాలని కోరారు.

కేంద్రాల తాళాలు పగలగొట్టిన అధికారులు

రైల్వేకోడూరు : పట్టణంలోని ధర్మపురం అంగన్వాడీ కేంద్రాన్ని సిడిపిఒ టిపి సౌభాగ్యమ్మ, ఎంపిడిఒ జాషువా సమక్షంలో సిబ్బంది తాళాలు పగలగొట్టారు. అంగన్వాడీ కేంద్రంలోనికి వెళ్లి అక్కడ ఉన్న స్టాకును కోడూరు-2 సచివాలయానికి చెందిన కార్యదర్శికి స్వాధీనం చేసి బాధ్యతలు అప్పగించారు. ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు నల్ల దుస్తులు ధరించి ప్లకార్డులతో సమ్మె, నిరసన చేపట్టారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు రమాదేవి, గౌరవ అధ్యక్షులు మంజుల, వర్కింగ్ ప్రెసిడెంట్ రాదా కుమారి, మండల కార్యదర్శి జి.పద్మ, వెన్నెల, శిరీష, లీలావతి, ఈశ్వరమ్మ, మైతిలి, సునీత, నిర్మల, వాణి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జాన్ ప్రసాద్, ఓబులవారిపల్లె సిపిఎం నాయకులు జయరాం పాల్గొన్నారు. **సుండుపల్లె :** అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టేందుకు వచ్చిన విఆర్ఒ, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శి, ఎఎన్ఎం, మహిళా పోలీసు, ఇతర అధికారులను కార్యకర్తలు, సహాయకులు అడ్డుకున్నారు. మాకు రావాల్సిన టిఎ, డిఎ, జీతాలు చెల్లించి తాళాలు తీయండంఃటూ అధికారులను అడ్డుకున్నారు. హామీలు మరిచిన సిఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.

పీలేరు : సమ్మెకు మద్దతు తెలుపుతున్న సిపిఎం, సిపిఐ నాయకులు

అంగన్వాడీలకు అండగా ఉంటాం : టిడిపి

రాయచోటి: అంగన్వాడీలకు అండగా ఉంటామని టిడిపి నాయకులు మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీల సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీలకు, ఆయాలకు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి స్వయంగా అందరికీ ఆయనే వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు ఎడాపెడా హామీలిచ్చి, నేడు అధికారకాలం ముగుస్తున్నా నేటికీ హామీలను అమలు చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు రమణా రెడ్డి, నాగార్జున రెడ్డి, షాహుల్, ఉమేష్, షరీఫ్, మహబూబ్ బాష, అంజినేయులు రెడ్డి, శేఖర్ రెడ్డి, పలువురు అంగన్వాడీ నాయకులు పాల్గొన్నారు. **పుల్లంపేట:** అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని రైల్వేకోడూరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి గోసాల దేవి అన్నారు. ప్రభుత్వంలోకి రాగానే వేతనాలు పెంచుతామని మాయ మాటలు చెప్పిన జగన్ ఇప్పుడు మాట తప్పారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ శాంతయ్య, పుల్లంపేట మండల అధ్యక్షుడు సిగమాల రమేష్, రైల్వే కోడూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నన్నం శివకృష్ణ పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు ప్రభుత్వం వర్తింప చేయకపోవడం దారుణమని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. అంగన్వాడీల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి, టిడిపి నాయకులు అజంతుల్లా, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

మదనపల్లె : ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

రాజంపేట : సిఐకి ఫిర్యాదు అందజేస్తున్న అంగన్వాడీలు

రాయచోటి : అంగన్వాడీలకు భోజనం వడ్డిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి

ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటు : సిపిఎం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ ఉద్యమ ప్రముఖ రాష్ట్ర నాయకులు షేక్ సాబ్జీ దుర్మరణం తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఆకివీడులో అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపి తిరిగి భీమవరంలో అదే కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తుండగా జరిగిన దుర్ఘటనలో ఎమ్మెల్సీ సాబ్జి మరణించారని తెలిపారు. ఆయన మరణం ఉపాధ్యాయ, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని నష్టమని తెలిపారు. పిడిఎఫ్ తరపున శాసనమండలిలో ఉపాధ్యాయ, ఉద్యోగుల వాణిని వినిపించడంలో దిట్ట అని కొనియాడారు. అన్ని తరగతుల, వర్గాల ప్రజల తరపున శాసనమండలిలోనూ, బయట పోరాడుతున్న యోధుడని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిని కారు ప్రమాదంలో కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు సిపిఎం జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జబ్బీర్ పాల్గొన్నారు. **పీలేరు:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి ఉపాధ్యాయులకు, యుటిఎఫ్‌కు తీరని లోటును మిగిల్చిందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సదాశివారెడ్డి తెలిపారు. ఆయన మరణం హృదయాన్ని కలచి వేసిందన్నారు. సైన్స్ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ జీవితాన్ని ఆరంభించి, యుటిఎఫ్ సంఘంలో కార్యకర్తగా, రాష్ట్ర అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా అనేక బాధ్యతలు నిర్వహించిన అతని పోరాట తత్వానికి నిదర్శనమని చెప్పారు. పీలేరు డివిజన్ నాయకులు శివారెడ్డి, అక్రం బాష, చంద్రశేఖర్, రాధాకృష్ణ, విశ్వనాథ రెడ్డి, చంగారెడ్డి, మహేంద్ర, విశ్వనాధ్, సుధాకర్, స్వామినాథరెడ్డి, రఫీ, ఉదయ్ కిరణ్, విజయ్ తీవ్ర సంతాపాన్ని తెలిపారు.

పనిభారం తగ్గించాలి : సిఐటియు

ఆశా వర్కర్ల 36 గంటల నిరసన విజయవంతం

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఆశా వర్కర్లు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఆశా వర్కర్లకు పని భారం తగ్గించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు అన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జయమ్మ, మెహరున్నీసా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన 36 గంటల నిరసన కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఆశా వర్కర్లకు సమస్యలు పెరుగుతున్నాయి, పనిభారం పెరుగుతోందన్నారు. ప్రభుత్వం వారి సమస్యలు పట్ల నిర్లక్ష్యంగా ఉందని విమర్శించారు. ఆశా వర్కర్లకి సంబంధంలేని పనులు చేయిం చరాదని తెలిపారు. రాజకీయ జోక్యం ఆపాలని, విధి నిర్వహణలో మరణించినా కుటుంబాలకు ఆశా వర్కర్ నియామకాల్లో ప్రాధాన్యత కల్పించాలాని డిమాండ్‌మ చేశారు. విలేజ్ హెల్త్ క్లినిక్, సచివాలయ డ్యూటీలు ఆశా వర్కర్లతో చేయిం చరాదన్నారు. కనీస వేతనం రూ.26 వేలు అమలుచేయాలన్నారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి ముంతాజ్, ఉపాధ్యక్షులు పి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఆశలకు ఇచ్చిన ఫోన్స్ పని చేయటం లేదన్నారు. జిల్లాలో అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, సచివాలయంతో సంబంధం లేకపోయినా సాయంత్రం 5 వరకు సచివా లయంలో ఉండాలని అంటున్నారని తెలిపారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్ర ఆశావర్కర్ల పోరాటాలలో భాగస్వాములవుతామని సంఘీభావం తెలిపారు. మెటర్నటి సెలవులు సమస్యలు పరిష్కారం వరకు జరుగుతున్న 36 గంటల ధర్నా చేస్తున్న అధికారులు స్పందించక పోవడంతో ఒక్కసారిగా ఆశాలను కలెకరేట్‌లోకి దూసుకెల్లారు. సిఐ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా పోలీసులు అడ్డుకున్నారు. ఆశాలు తీవ్ర ప్రతిఘటనతో కలెక్టర్ కార్యాలయం వరకు వెల్లారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జెసికి అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.చంద్రశేఖర్, ఆశా జిల్లా గౌరవ అధ్యక్షుడు పి. శ్రీనివాసులు, వెంకట్రామయ్య, ఆశాలు నీలావతి, లావణ్య, రమాదేవి, నాగరత్నమ్మ, నాయకులు ఫామిదా, సుధారాణి, నాగేశ్వరి, సునంద, రమాదేవి, సత్యవాణి, సంగీత, రోజా, జహరాబి పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు : జెసి

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి-రాయచోటి

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రోడ్డు ప్రమాదాల నివారణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని అధికారులు డ్రంక్ అండ్ డ్రైవ్ పకడ్బందీగా అమలు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమనిబంధనలు విధిగా పాటించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాల బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, కల్వర్టులు, రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు మరియు జాతీయ రహదారులపై అవసరం మేరకు వేగ నిరోధకాల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మనం తీసుకొనే చర్యలు ప్రజలకు ప్రయోజనం కలిగించే విధంగా ఉండాలన్నారు. అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందని ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడంవల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాంటి వారికి ఫైన్ వేయాలని సూచించారు. పెద్ద వాహనాలు, ట్రిప్పర్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలకు వెనుక వైపు రేడియం స్టిక్కర్‌లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఇందుకు సంబంధించి పోలీసు, రవాణా శాఖ పక్కా ప్రణాళికతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. వాహనాలలో అధిక లోడుతో రవాణా చేసే వారిపై చర్యలు తీసుకోవలసిందిగా రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రాయచోటి, రాజంపేట, మదనపల్లె ఆర్‌డిఒ రంగస్వామి, రామకృష్ణారెడ్డి, మురళి, ఇన్‌ఛార్జి డిటిసి దినేష్ చంద్ర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, ఆర్టీసీ, పోలీస్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : యుటిఎఫ్

సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-మదనపల్లి

రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు పురం వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం పిడిఎఫ్ ఎమ్మెల్సీ బాబ్జి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో నివాళులర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్షులు సుధాకర్ నాయుడు, గాలి రవీంద్ర సీనియర్ యుటిఎఫ్ నాయకులు రవిప్రకాష్, ఆదినారాయణ, సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జయహో నాయకులు

చలో నెల్లూరును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

చలో నెల్లూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కె.వంశీ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఈద్గా వద్ద యాసిన్ చేతుల మీదుగా "జయహో" రెండవ జాతీయ సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరులోని పల్లిపాడులో 102 సంవత్సరాల కిందట మహాత్మా గాంధీ స్వహస్తాలతో ప్రారంభమైన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో అష్ఫాక్-బిస్మిల్ అమరత్వ దినమైన 2023 డిసెంబర్ 19న దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల నుంచి విచ్చేస్తున్న ప్రతినిధులతో జయహో రెండవ జాతీయ సమ్మేళనం జరుగుతుందని పేర్కొన్నారు. జాతీయ ఉద్యమ స్ఫూర్తితో జాతిని ఏకం చేసేందుకు, మతోన్మాదాల్ని నిర్మూలించేందుకు జాతీయ స్థాయిలో నిర్మాణం అవుతున్న మహోద్యమం ఈ జయహో అని తెలిపారు. సయ్యద్ ఖదీర్ మాట్లాడుతూ నేడు మతోన్మాద వైరస్ దేశంలో విలయతాండవం చేస్తోందన్నారు. మతం పేరిట ఉద్దేశాన్ని వ్యాప్తి చేస్తున్నారన్నారు. మతోన్మాదుల కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. హిందూ-ముస్లింలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అష్ఫాక్, బిస్మిల్, వివేకానంద, గాంధీజీ, గఫర్ ఖాన్, ఉద్ధం సింగ్ పూర్తితో హిందూ ముస్లిం ఐక్యత స్థాపించి మతోన్మాదాల్ని మన దేశం నుండి తరిమేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జై భారత్ ఆంధ్రప్రదేశ్ ఎస్సీ పోరాట వేదిక ఉపాధ్యక్షులు పందికాళ్ళ జయరాం, వెంకటేష్, పెంచలయ్య, జై భారత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు 'మిట్స్'లో ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి-మదనపల్లె

స్థానిక మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఢిల్లీ డిఆర్‌డిఒ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం.కె.హడ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాన్స్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. సాయంత్రం 4.30 గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, విద్యార్థులందరూ హాజరై విజయం వంతం చేయాలని కోరారు.

స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారం : జెసి

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి-సంబేపల్లె (రాయచోటి)

స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారమే మండల స్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమమని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం సంబేపల్లి ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాల ద్వారా ఇప్పటికే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం లబ్ధి అందిస్తోందన్నారు. గ్రామ స్థాయిలో చిన్న చిన్న అంశాలు ఏవైనా జిల్లా అధికారుల దృష్టికి రానివి జిల్లా కేంద్రానికి రాలేని వారి కొరకు మండల స్థాయిలోనే జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి బుధ, శుక్రవారం ఒక్కొక్క మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం మండల స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, మండల అధికారులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందున ప్రజలకు అవసరమైన అన్ని సేవలు సులభంగా అందించే అవకాశం ఏర్పడుతుందన్నారు. మండల స్థాయిలో వచ్చిన స్థానిక సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపే అవకాశం ఉందని, సచివాలయాల పరిధిలో కూడా ఏవైనా పరిష్కారం కాని సమస్యలు ఉంటే మండల స్థాయి స్పందన కార్యక్రమంలో తెలియజేయవచ్చునన్నారు. కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి జెసి ఫర్మాన్ అహ్మదఖాన్, ఆర్‌డిఒ రంగస్వామి అర్జీలు స్వీకరించి పరిష్కారం కొరకు వాటిని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు ఎండార్స్ చేసి సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో 35 దరఖాస్తులు అందాయని, వాటిని సంబంధిత అధికారులు పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా కాల పరిమితిలోపు నాణ్యతగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ మహేశ్వరి, ఎంపిపి నాగ శ్రీలక్ష్మి, ఎంపిడిఒ నరసింహం, వివిధ శాఖల జిల్లా అధికారులు, సర్పంచ్ రామచంద్ర, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

సివిల్స్ పరీక్షల అవగాహన సదస్సుకు స్పందన

ప్రజాశక్తి-రాయచోటి : రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం కెరియర్ గైడెన్స్, సివిల్స్ పరీక్షల సన్నద్ధత అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి అపూర్వ స్పందన అభించిందని కరస్పాండెంట్ సుబ్బయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ, పరిసర ప్రాంతాల ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి అఖిలభారత సర్వీసుల విజేత సిఎస్‌బిఐఎఎస్ అకాడమీ ఫౌండర్ మల్లవరపు బాలలత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే మానసిక ధైర్యాన్ని కోల్పోకుండా భయం వీడి సిద్ధపడాలని పేర్కొన్నారు. ఏ స్థాయి పోటీ పరీక్ష రాయాలనుకున్నా వాటికంటే చిన్న ఉద్యోగాల పరీక్షలకు కూడా హాజరైతే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. సిలబస్‌పై స్మార్ట్గా ఆలోచించి పరీక్ష ప్రిపరేషన్ రూపొందించుకోవాలని, ప్రతి అంశంపై సొంత నోట్స్ రాసుకుని సంక్షిప్తత పాటించాలని సూచించారు. సమకాలీన అంశాలపై అవగాహన పెంచుకొని ఎంచుకున్న సబ్జెక్టు పై పట్టు సాధించి పోటీ పరీక్షలలో విజయం సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, విఅర్ విద్యా సంస్థల చైర్మన్ వెంకట్రాంరెడ్డి, నరసింహారెడ్డి, ఆంజనేయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులలో కలిసి ర్యాలీ చేస్తున్న ఉద్యోగులు,ఉపాధ్యాయులు

ఇంధనాన్ని పొదుపుగా వాడాలి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

జాతీయ ఇంధనం పొదుపు దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని బడికాయలపల్లిలో ఉన్నత పాఠశాల విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ఇంధనం పొదుపు వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండల విద్యుత్ శాఖ ఎఇ గిరిధర్ విద్యుత్ వినియోగం, తయారీ విధానం. ఆదా చేసుకోవడం వంటి వాటి వలన కలిగే ప్రయోజనాలు విద్యార్థులకు, గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదెప్ప గౌడ్, ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో విద్యార్థిని మృతి

- పాఠశాల సిబ్బందిని విచారించిన అధికారులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

అనారోగ్యంతో బాధపడుతూ ఓ విద్యార్థిని మృతి చెందిన సంఘటన మండలంలో జరిగింది. మండల పరిధిలోని ముష్టూరు గ్రామంలో ఉన్న కెజిబివి పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న డి.స్వాతి అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. జరిగిన సంఘటనపై స్థానిక సర్పంచ్ చంద్రాయుడు, తహశీల్దార్ మంజుల, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్‌బాబు, ఎంపిడిఒ శేషగిరిరావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కెఎస్ఎన్ మూర్తి, పాఠశాలకు చేరుకుని పాఠశాల ఎస్ఒ ముని వెంకటమ్మ, పాఠశాల నర్స్ షీబా, ఇతర సిబ్బందిని విచారించారు. అనంతరం పాఠశాల ఎస్ఒ ముని వెంకటమ్మ మాట్లాడుతూ పలమనేరు మండలం, కోల వారిపల్లి, కల్నాడుకు చంద్రశేఖర్, సుజాతల కూతురు స్వాతి ఈ యేడాది పాఠశాలలోఆరవ తరగతిలో చేరిందన్నారు. రెండు రోజుల క్రితం విద్యార్థిని చర్మంపై గుల్లలు వచ్చాయని, తలనొప్పిగా ఉందని పాఠశాల నర్స్‌కు చెప్పడంతో మందులు ఇచ్చినట్లు తెలిపారు. అయినా తగ్గకపోవడంతో వారి కుటుంబ సభ్యులకు తెలియజేసి విద్యార్థినిని మామ ప్రసాద్‌తో గురువారం ఉదయం 10 గంటలకు చికిత్స నిమిత్తం ఇంటికి పంపించామని తలెఇఆపరు. . అనంతరం విద్యార్థిని కడుపు నొప్పిగా ఉందని చెప్పడంతో వారి కుటుంబ సభ్యులు పుంగనూరు లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి వెళ్ళగా వారు మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలని సూచించారని తెలిపారు. మదనపల్లిలో అత్యవసర విభాగంలో చేరి, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతికి గల కారణాలపై తహశీల్దార్, మెడికల్ ఆఫీసర్, ఎంపిడిఒ పాఠశాలలోనూ, మదనపల్లి ప్రభుత్వ వైద్యులను సంప్రదించినట్లు తెలిపారు. విద్యార్థిని కడుపు నొప్పికి గల కారణాలను కనుక్కోవడానికి నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపినట్లు తెలిపారని తెలియజేశారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చిన్న అనారోగ్య సమస్య ఉన్న వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న టిడిపి నాయకులు

బోగస్ ఓట్లు నమోదు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-గుర్రంకొండ

బోగస్ ఓట్లు నమోదు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని టిడిపి మండలాధ్యక్షులు నాయన జగదీష్ పేర్కొన్నారు. శుక్రవారం టిడిపి నాయకులు, కార్యకర్తలతో తహశీల్దార్‌ను కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని 1 నుంచి 43 పోలింగ్ బూత్‌లలో తక్కువ వయస్సు, బయట వ్యక్తుల ఓట్లు చేర్చారని ఆరోపించారు. బోగస్ ఓట్లు చేర్చిన వారిపై కఠిన చర్యలు తీసుకొని తప్పుల్లేని ఓటరు జాబితాను సిద్దం చేయాలని కోరారు. కార్యక్రమంలోనాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోటారు వితరణ చేస్తున్న జనసేన నాయకులు

పాఠశాలకు మోటారు వితరణ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు శుక్రవారం జనసేన నాయకులు మోటారు వితరణ చేశారు. గత కొంతకాలంగా ఫిల్టర్ వాటర్ మోటర్ పనిచేయకపోవడంతో ప్రధానోపాధ్యాయులు జయలక్ష్మి ఇచ్చిన సమాచారం మేరకు జనసైనికుడు నంద్యాల హరి ఆధ్వర్యంలో కోలాటం హరికృష్ణ సహకా రంతో మోటార్ మార్చినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సహకారం కావా లన్నా సహకరించేందుకు జనసేన ముందుంటుందని తెలిపారు. విద్యాభ్యాసంలో ముఖ్యంగా బాలికలు ముందు ఉండాలని, వారి అభ్యున్నతికి కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మన్నేరు సూరిబాబు, ముత్యాల చలపతి, పూల మురళి, గురు, గాజుల మల్లికార్జున, గోపాల్, నరసింహ, అమల, భారతి, కాంచన పాల్గొన్నారు.

నేడు వాలంటీర్లకు సేవా సత్కారం

నందలూరు : ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా సేవలు అందిస్తున్న వాలంటీర్లకు శనివారం ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి అధ్యక్షతన ఎంపిపి మేడ విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సేవా సత్కార కార్యక్రమం ఉంటుందని ఎంపిడిఒ సౌభాగ్యమ్మ తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమీపంలోని అగ్రికల్చర్ సభాభవనంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. జడ్‌పిటిసి, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు తప్పక హాజరుకావాలని ఆమె కోరారు.

కార్పొరేట్ విద్యనందించడమే లక్ష్యం

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

పేద పిల్లల భవిష్యత్తు బాగుండాలని, కార్పొరేట్ స్థాయి విద్య అందరికీ అందాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యంగా ఉంచుకున్నారని మున్సిపల్ ఇన్‌ఛార్జి వై.ఎస్. మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం తన నివా సంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశం మాట్లా డుతూ కోట్ల రూపాయల ఖర్చుతో మెరుగైన విద్యా బోధన కోసమే బైజూస్‌తో ఒప్పందం కుదు ర్చుకున్నారని చెప్పారు.

పాస్‌పోర్టు పోయినది

కడప జిల్లా, కడప సిటీ, చిన్నచౌక్, ఎస్టీ కాలనీ, డోర్ నెంబర్ 1/302 కాపురస్తులైన రాగల శ్రీను గారి భార్యనైన రాగల సుగుణ అను నాకు చెందిన ఒరిజినల్ పాస్‌పోర్ట్ **N617 8441** పోయినది. ఎవరికైనా దొరికినచో పై చిరునామాకు సమాచారం ఇవ్వగలరు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ములకలచెరువు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దపాలెంలో నిర్మించిన హెల్త్ సెంటర్, రైతుభరోసా కేంద్రం, మొలకలచెరువు నిర్మించిన రైతు భరోసా కేంద్రం, సచివాలయం-1 లను ఎమ్మెల్యే ప్రారంభించారు. సెంట్రల్ స్కూల్‌లో వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టిందన్నారు. తద్వారా ప్రజలు సమస్యలు అప్పటికప్పుడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా మండలములోని రైతులకు ఆయ రైతు భరోసా కేంద్రాలలో కావలసిన ఎరువులు అందుబాటులో ఉంటాయన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు అందుబాటులో ఉండటంతో పాటు ఇతర సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు వైద్యం కోసం పట్టణాలకు వెళ్లకుండా గ్రామాల్లోని వైద్య సేవలు అందించడానికి హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వైసిసి కన్వీనర్ మాధవరెడ్డి, జడ్‌పిటిసి మోహన్‌రెడ్డి, ఎంపిపి సాయిలీల, మార్కెట్ యార్డ్ చైర్మన్ రజిత సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవీంద్రారెడ్డి, విశ్వనాథ్, ఆముదాల మధుసూదన్ రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచులు రహమత్ బి, చిన్న మేకల వెంకటరమణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జయచంద్ర, ఎంపిటిసిలు అయిషా చాంద్‌బాషా, రఫీ, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌బికె కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

సర్పంచ్‌ల డిమాండ్లను పరిష్కరించాలి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

సర్పంచ్‌ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం తరఫున పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య డిమాండ్ చేశారు .రైల్వే కోడూరు పట్టణంలోని విజయ కన్వెన్షన్‌హాల్‌లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికై సర్పంచ్‌ల సమర శంఖారావం సింగంశెట్టి సుబ్బరామయ్య అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు కేటాయించిన నిధులు దారి మళ్లించే పంచాయితీల అభివృద్ధికి అవరోధం కలిగిస్తుందని అన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎంపిపిలు వెంకటేశ్వరరాజు, అనసూయ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కమతం నాగరాజు, మాజీ సర్పంచ్ జనార్ధన్ నాయుడు, రైల్వే కోడూరు నియోజకవర్గంలోని 5 మండలాల నుంచి పార్టీలకతీతంగా సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, జడ్‌పటిసిలు, మాజీ జడ్‌పిటిసిలు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బరాయుడు

తపాలా ఉద్యోగులకు న్యాయం చేయాలి

మదనపల్లి : తపాలా ఉద్యోగులకు మద్దతు తెలుపుతున్న బిఎస్‌పి నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లి

దేశవ్యాప్తంగా గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై చేపట్టిన సమ్మె నాల్గవరోజుకు చేరుకుంది. శుక్రవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్‌పి ఉపాధ్యక్షులు బందెల గౌతంకుమార్ మాట్లాడుతూ తపాలా ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి పూర్తి స్థాయిలో బిఎస్‌పి మద్దతుగా ఉంటుందని అన్నారు. బిఎస్‌పి రాజ్యసభ ఎంపీ రాంజీగౌతమ్‌తో ఫోన్లో మాట్లాడించారు. అనంతరం రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్ తన సహకారం పూర్తిగా ఉంటుందని ఈ అంశం పార్లమెంట్లో మాట్లాడడానికి ప్రయత్నం చేస్తానని వారికి భరోసా కల్పించారని తెలిపారు. దేశంలో బడా బడా కార్పొరేట్ సంస్థలకు అంబానీ ఆదానీలకు వేల లక్షల కోట్ల రూపా యలు సబ్సిడీలు ప్రకటించి రుణమాఫీలు చేస్తున్న బిజెపి ప్రభుత్వం గ్రామీణ తపాలా ఉద్యోగులు సమస్యలు పరిష్కరించకపోవం శోచనీయమన్నారు. ఎనిమిది గంటల పని విధానం, ఉద్యోగ భద్రత కల్పించలేకపోవడం నిజంగా సిగ్గుచేటని అన్నారు. ఉద్యమానికి బహుజన్‌సమాజ్‌పార్టీ పూర్తిస్థాయిలో మద్దతిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తపాలాశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు. **రాయచోటి :** దేశ వ్యాప్తంగా గ్రామీణ తపాలశాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలంటూ చేపట్టిన సమ్మె పట్టణంలోని తపాల శాఖ కార్యాలయం ఎదుట నాల్గవ నిరవధిక సమ్మె కొనసాగుతుంది.ఈ సందర్భంగా ఎబిపియంలు సద్దాం, హరిప్రసాద్‌లు ప్రధానంగా ఎనిమిది డిమాండ్లతో సమ్మెను చేపట్టినట్లు తెలిపారు. సివిల్ సర్వెంట్ హోదా వెంటనే కల్పించి, ఎనిమిది గంటల పని భారం ఉండేలా అమలు చేయాలన్నారు. 12, 24, 36 అదనపు సర్వీసెస్ ఇంక్రిమెంట్లు మంజూరుతో పాటు గ్రూప్ ఇన్సూరెన్స్ ఐదు లక్షలకు పెంచి రిటైర్మెంట్ గ్రాడ్యువిటీ ఐదు లక్షల పెంచాలన్నారు. కుటుంబ సభ్యులతో సహా వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సు చేసిన ప్రతి అంశాన్ని అమలు చేయాలి. జిడిఎస్ కాంట్రిబ్యూషన్ 10 శాతం ,డిపార్ట్మెంట్లో 10 శాతం కాంట్రిబ్యూషన్ ను అందజేయలన్నారు. తాత్కాలిక పెన్షన్ సదుపాయం కల్పించి ,రెగ్యులర్ సెలవులు పెట్టినప్పుడు వర్క్‌లోడ్‌తో సంబంధం లేకుండా అదనపు వ్యక్తిని నియమించుకునే విధంగా అనుమతించాలని అన్నారు. ఇన్సెంటివ్ కమిషన్ పద్దతి రద్దు చేసి మరి అన్ని రకాల ఐపిపిబి, ఆర్‌పిఎల్ఐ, పిఎల్ఐ, యాన్ ఆర్ ఇజిఎస్, సేవింగ్స్‌ను పనిభారంలోని తీసుకోవాలన్నారు సమ్మెలో బిపిఎం, ఎబిపిఎం ఇస్మాయిల్, జమిలుల్లా , రామ మోహన్ రెడ్డి ,యస్ మహబూబ్‌బాషా, వెంకటరమణ, సుజాత, లావణ్య పాల్గొన్నారు.**గాలివీడు :** గ్రామీణ తపాల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఎంపిపి మిట్టపల్లి యధుభూషణ్‌రెడ్డి మద్దతు తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. తపాల ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.ఉద్యోగులు తమ మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో రమణ నాగిరెడ్డి, ఆసిఫ్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

'అమరజీవి' త్యాగం మరువలేనిది : జెసి

ప్రజాశక్తి-రాయచోటి

ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని జెసి ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు.శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్‌లో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఒక గొప్ప త్యాగమూర్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడని కొనియాడారు. పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 న జన్మించి 1952 డిసెంబరు 15న అమరుల య్యారన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరుడైన మహాప ురుషుడని కొనియాడారు. కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం 1953 అక్టోబర్ 1 న ఏర్పడిందన్నారు. అనంతరం, తెలంగాణ ప్రాంతంలో తెలుగు మాట్లాడే జిల్లాలను కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడన్నారు. ఇటువంటి మహనీయుల జీవితాల నుంచి స్ఫూర్తి పొంది యువత సన్మార్గంలో దేశ భక్తితో మెలగాలని కోరారు. కార్యక్రమంలో డిఆర్ఒ సత్యనారాయణ, బిసిసంక్షేమ శాఖ అధికారి సందప్ప, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. **పీలేరు :** అమరజీవి పొట్టి శ్రీరాములుకు యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు ఘనంగా నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు విగ్రహానికి, ఆయన వర్ధంతిని పురస్కరించుకుని ఆత్మ శాంతిని కోరుకుంటూ జోహార్లు పలికారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు లోకేశ్వర్‌రెడ్డి, పద్మావతి యుటిఎఫ్ పీలేరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుధాకర్, వేణుగోపాల్, జిల్లా నాయకులు శివారెడ్డి, అక్రమ్‌బాషా, సుబ్రమణ్యం, విశ్వనాథ రెడ్డి, కూన సత్యనారాయణ, వేణుగోపాల్, బాలాజీ, రాజేష్ బాల, అంజి, హరి, వెంకటేష్ పాల్గొన్నారు.

రాయచోటి : పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళి అర్పిస్తున్న జెసి, డిఆర్ఒ

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నవాజ్ బాషా

గుండె జబ్బుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లి

గుండె జబ్బుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా పేర్కొన్నారు. నారాయణ హృదయాలయ వైద్య బృందంతో కలిసి బాస్ వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ వైద్య శిబిరానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో గుండె జబ్బుల బారినపడే వారి సంఖ్య విపరీతంగా పెరిగిందని, కావున ప్రతి ఒక్కరూ తరచుగా గుండె పరీక్షలు చేసుకోవాలని సూచించారు. గుండె జబ్బులు ఉన్నవారికి ప్రభుత్వం వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ఉచితంగా చికిత్సలు అందిస్తున్నదని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అనంతరం నారాయణ హృదయాలయ గుండె వైద్య నిపుణులు డాక్టర్ మంజునాథ్‌బాబు మాట్లాడుతూ ఆధునిక వైద్యంలో గుండె జబ్బులకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వచ్చిందని,గుండె జబ్బులను ముందుగా గుర్తిస్తే, ప్రాణాపాయ స్థితి నుండి సులభంగా బయటపడవచ్చునని అయన చెప్పారు. బాస్ సంస్థ నిర్వహిస్తున్న ఉచిత గుండె వైద్య శిబిరాలు ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్నాయని అన్నారు. బాస్ వ్యవస్థాపకుడు పీటీయం శివప్రసాద్ మాట్లాడుతూ బాస్ సంస్థ, నారాయణ హృదయాలయ వారితో కలిసి ఇప్పటివరకూ 18 ఉచిత గుండె వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని, వీటన్నింటికీ ప్రజల నుండి విశేష స్పందన లభించిందని చెప్పారు. 158 మందికి వైద్యులు స్క్రీనింగ్ చేశారని, ఇందులో 6 మందికి గుండె జబ్బులు ఉన్నట్లు నిర్ధారణ జరిగిందని, వారిని కోలార్ లోని నారాయణ హార్ట్ సెంటర్ కు రెఫర్ చేశారని తెలిపారు. అక్కడ వారికి డాక్టర్ వైఎస్ఆర్. ఆరోగ్యశ్రీ క్రింద ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో క్లినికల్ కార్డియాలజిస్టు డాక్టర్ కిరణ్ కుమార్, టెక్నిషన్లు నరేష్, మనోజ్, అంజిత, దీపు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటరమణ, డైరెక్టర్ చాట్ల బయన్న, మునిసిపల్ కౌన్సిలర్లు వెంకటరమణ, ఇర్ఫాన్, రఫీ లతోపాటు బాస్ నాయకులు పోతబోలు రెడ్డెప్ప, బురుజు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణకు చర్యలు

ప్రజాశక్తి-రాయచోటి

ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చేందుకు పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామని, ఇందుకు రాజకీయ పార్టీ నాయకులందరూ సహకరించాలన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి మరింత పోలీసు బందో బస్తు ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో మహిళా పోలీ సులను ఏర్పాటు చేసి మహిళా ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చూస్తా మన్నారు. జిల్లాలో ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన దాదాపు పూర్తి అయిందని తప్పుల్లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.ఓటరు జాబితాకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల నాయకులకు తెలియ జేస్తున్నామని ఇందులో ఎటువంటి సందేహాలున్న వెంటనే తెలపాలన్నారు.18 ఏళ్లు నిండిన యువతను ఓటరు జాబితాలో చేర్పించేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ సత్యనారాయణ, రాయచోటి, రాజంపేట, మదనపల్లె ఆర్‌డిఒలు రంగస్వామి, రామకృష్ణారెడ్డి, మురళి, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

జయచంద్రారెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న చంద్రబాబు

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన జయచంద్రారెడ్డి

ప్రజాశక్తి-ములకలచెరువు

మండల పరిధిలోని కదిరినాధునికోటకు చెందిన పారిశ్రామికవేత్త దాసరిపల్లి జయచంద్రారెడ్డి శుక్రవారం మంగళగిరి టిడిపి జాతీయ కార్యాలయంలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగు దేశం పార్టీ లో చేరారు. చంద్రబాబు కండువా వేసి జయచంద్ర రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలోని తన అనుచర వర్గంతో గురు వారం రాత్రి భారీ ఎత్తున బయలుదేరి వెళ్లారు. తన మద్దతుదారులతో కలిసి సుమారు 350 వాహనాలలో 2000 మంది ర్యాలీగా వెళ్లి టిడిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధినేత తనను గుర్తించి తనకు నియోజకవర్గంలో సేవ చేయడానికి ఒక అవకాశం కల్పిస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపి స్తానని అన్నారు. నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని ప్రజలు తీవ్ర కష్టా లు పడుతున్నారని తెలిపారు. తంబళ్లపల్లిలో పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తే టీడీపి జెండాను ఎగురవేస్తానని అన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' క్రీడలకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-రామాపురం

ఆడుదాంఆంధ్ర క్రీడలకు ఈనెల 26 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఒ హైదర్‌వల్లి తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ ఈనెల 15 తేదీ నుంచి గ్రామా సచివాలయంలో జరగవలసిన క్రీడలు 26 వరకు ఆన్‌లైన్‌లో దరఖా చేసు కొనుటకు ప్రభుత్వం పొడిగించిందని ఆయన అన్నారు. ఇప్పటివరకు 4561 మంది క్రీడలకు దరఖాస్తు చేసుకున్నారని ఆటలు చూడడానికి 1419 మంది ఆన్ లైన్ చేసుకున్నారని తెలిపారు. వివిధ రకాల క్రీడలకు 561 మంది ఆన్‌లైన్ చేసుకు న్నార న్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, క్రికెట్ క్రీడలు ఉంటాయన్నారు. గ్రామ స్థాయిలో ఐదు రోజులపాటు క్రీడలు ఉంటాయని అనంతరం మండల స్థాయిలో క్రీడలు నిర్వ హిస్తారన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు.

వాటర్ సర్వీస్ సెంటర్‌లో కాలిపోయిన వస్తువులు

వాటర్ సర్వీస్ సెంటర్ దగ్ధం

ప్రజాశక్తి-గాలివీడు

మండల పరిధిలోని ఫక్కిరారెడ్డిగారిపల్లిలో పాలగిరి బాబ్జికి చెందిన వాటర్ సర్వీసు సెంటర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోలు పోసి తగుల పెట్టారు. ఈ ఘటనలో సర్వీస్ సెంటర్‌లోని వస్తుసామగ్రి కాలిపోయాయితీ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ సర్వీసు సెంటర్‌లో మూడు మోటర్లు, రెండు డమ్ములు, వెయ్యి లీటర్ల ట్యాంకర్, విద్యుత్ సామగ్రి పూర్తిగా కాలిపో యా యని వాటి విలువ రెండు లక్షల రూపాయలు ఉంటుందన్నారు. తనకు ఎవ రితో వైరం లేదని అధికారులు తనకు న్యాయం చేయాలని కోరారు.

టిడిపి నాయకులను కలిసిన 'యల్లటూరు'

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

మాజీ డిఆర్‌డిఎ, జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు శుక్రవారం టిటిడి మాజీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబును రాయచోటిలోని సుగవాసి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం టిడిపి, జనసేన రాజకీయ స్థితిగతులపై ఇరువురు చర్చించుకున్నారు. అనంతరం రాజంపేట నియోజకవర్గం లోని మాజీ ఆర్‌టిసి రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడును, ఆయన కుమారుడు విజయ్‌సాగర్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. తన రాజకీయ ప్రస్థానానికి వారి సహకారం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వైసిపిని గద్దె దించడమే తమ ప్రధాన ధ్యేయమని చెప్పారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి శివరామరాజు, షబ్బీర్ అహ్మద్, కాపు సేన వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల చలపతి పాల్గొన్నారు.

క్రైం కార్నర్

పేకాటరాయుళ్ల అరెస్టును చూపుతున్న పోలీసులు

ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-ములకలచెరువు

మండలంలోని టమోటా మార్కెట్‌లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ గాయత్రి, పోఈసు సిబ్బందితో దాడిచేసి 11 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి సిఐ తమ్మిశెట్టి మధు తెలిపారు. వీరి దగ్గర నుంచి రూ.23,500లు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ తిమ్మిశెట్టి మధు మాట్లాడుతూ టమోటా మండికి వచ్చే రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. టమోటా అమ్మడానికి వచ్చిన రైతుల దగ్గర ఉన్న డబ్బును దొంగలించడానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ విషయంపై రెండు కేసులు నమోదు చేసామన్నారు. మండల పరిధిలోని రైతులు, ప్రజలు తమకు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగితే తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. మార్కెట్ అధికారులు, టమోటా మండీ యజమానులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఇలాంటి సంఘటనలు పునరావృతం చూసుకోవాలని లేకుంటే కేసు నమోదు చేసి అరెస్టు చేస్తామని తెలిపారు.

ఆటో బోల్తా : ప్రయాణికులకు గాయాలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఆటోబోల్తా పడి ప్రయాణికులు గాయపడిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కొత్తకోటకు చెందినబయ్యారెడ్డి ఆటోలో శివన్, నారాయణస్వామి, గండమయ్య, అస్విత్‌రెడ్డి, రామప్ప, శోభ, అరుణ, పాపమ్మ, నారాయణ అనే వారు బి.కొత్తకోట నుంచి చేలూరుకు ప్రయాణిస్తుండగా మార్గమధ్యంలో పిటిఎం మండలం,పోతుపేట గ్రామం సమీపంలో రోడ్డుపై ఉన్న గుంతను తప్పించబోయి ఆటో ఎడమవైపుకి బోల్తా పడిందని తెలిపారు.ఈ ప్రమాదంలో కొంతమందికి స్వల్పగాయాలు కాగా సి.శివన్న అనే వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.